జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :272 పేజీలు 8 వెల : 5 మంగళవారం 17 జూన్ 2025




# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా



## విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
## ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం:** వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు. గూగుల్ డేటా హబ్‌గా విశాఖ కానుందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ఎ÷-లాంటు వస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్లను కాపాడింది ఎన్డీయే ప్రభుత్వమేనని... ఇటీవల ఆర్థిక ప్యాకేజీ కూడా వచ్చిందని పేర్కొన్నారు. 'విశాఖపై అభిమానంతో ఎన్నో చేస్తున్నాం...అభివృద్ధిలో రాజీ పడను. రైల్వేజోన్‌కి భూమి కేటాయించాం.. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి మద్దతు ఇచ్చి...మూడు రాజధానులు అన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చారు. విశాఖను టూరిజం హబ్‌గా చేస్తాం...ఆకాశమే హద్దుగా విశాఖను అభివృద్ధి చేస్తాం. పాఠశాలలు తెరిచే లోపు...తల్లికి వందనం ఇస్తామని చెప్పాం, మాట నిలబెట్టుకున్నాం. ఎంతమంది పిల్లలు ఉన్నా..తల్లికి వందనం ఇచ్చాం. ఈ విషయాన్ని కాలర్ ఎత్తుకొని కార్యకర్తలు చెప్పాలి. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు లేవు. డీఎస్సీ నోటిఫికేష్ ఇచ్చాం. వైసీపీ హయాంలో ఒక టీచర్ ఉద్యోగం ఇవ్వలేదు. దీపం పథకాన్ని నేనే ప్రారంభించాను..ఇప్పుడు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. రోడ్డు మీద గుంత లేకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి.

## మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

### భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



**రాజమహేంద్రవరం:** ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోడీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందిచిన ఘనత మోడీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోడీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి.

దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు.



2 లో

## యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

విశాఖ యోగా దినోత్సవంతో గిన్నీస్ రికార్డు

విశాఖ బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

అధికారులకు పలు సూచనలు చేసిన బాబు

సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం



2 లో

## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

విచారణ వాయిదా వేసిన కోర్టు



2 లో

## పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

ఇద్దరికి గంజాయి పాజిటివ్

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్రవిచిత్రమైన ఆంక్షలు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



గుంటూరు: జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు÷ర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళు న్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.



2 లో

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు

గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2 లో

## జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు

ఉదయం న్యూస్

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

విశాఖపట్నం: యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు.ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు.సెంట్రల్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నానీ. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.



# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం




సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా

ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ

యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..



హైదరాబాద్: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మోహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ

చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు

పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్

కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

**రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో**

**విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం**

న్యూఢిల్లీ: ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. జూన్ 12న అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్టును ఢీకొని జనవాసాల్లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది చనిపోయారు. పైలెట్లు, విమాన సిబ్బంది, ప్రయాణికులు అంతా సజీవ దహనమయ్యారు. అయితే మెడికల్ కాజేసీ హాస్టల్ పై పడటంతో మరింత మంది మృతి చెందారు. లండన్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో 242 మందిలో 241 మంది మరణించారు. విమానంలోని 11ఎ సీటులో కూర్చున్న రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు.

# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

**హైదరాబాద్:** నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఏ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పొరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను

వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు.

# పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

## ఇద్దరికి గంజాయి పాజిటివ్



హైదరాబాద్: తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హోల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

## మైనర్ డ్రైవింగ్ చేసిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసిన జిల్లా మొదటి అదనపు ప్రధమ శ్రేణి న్యాయమూర్తి

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి జూన్ -13: వనపర్తి జిల్లాలో వనపర్తి టౌన్, కొత్తకోట, ఆత్మకూర్, పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం రోజు పోలీస్ తనిఖీలు నిర్వహిస్తుండగా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు పట్టుబడిన 8 మంది మైనర్ బాల బాలికలకు మరియు వారి తల్లిదండ్రులను శుక్రవారం రోజు వనపర్తి జిల్లా కోర్టులో హాజరుపరచగా వారికి మొదటి అదనపు ప్రధమశ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బండారి శ్రీలత మేడం కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు, ఈ విదంగా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే పిల్లలపైనే గాక వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను చదువుల్లో ఆటల్లో ప్రోత్సహించాలి తప్ప మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని న్యాయమూర్తి మేడం అన్నారు.

## రాజుపాలెం పాఠశాలకు పలకలు వితరణ.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మండల పరిధిలోని రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు రాజుపాలెం గ్రామానికి చెందిన కల్లూరి చంద్రావతి, కల్లూరు వెంకటరమణ లు పలకలు, బలపాలు, పెన్సిల్ లను అందజేశారు. సోమవారం సాయంత్రం రాజుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కల్లూరు చంద్రావతి పలకలు, బలపాలు, పెన్సిల్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు, ఊరి బడిని అభివృద్ధి పరిచేందుకు గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. దాత చంద్రావతి మాట్లాడుతూ తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ఉడతా భక్తిగా సాయం చేసేందుకే పిల్లలకు పలకలు పంపిణీ చేశానన్నారు. భవిష్యత్తులో కూడా రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదన విజయకుమార్, బాల ఓబన్న, జి.ఆంథోనీ, పట్టెం వెంకటసుబ్బారెడ్డి, జె.బ్యూలా సుజాత, సరస్వతి, ఎల్.వెంకటరెడ్డి, బి.థామస్, ఎన్.శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



"ప్రజావాణి"లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న 18 మంది భాదితులువనపర్తి జూన్ 16: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్‌లి అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 18 ఫిర్యాదులు 09,భూ ఫిర్యాదులు07, పరస్పర గొడవలు 02, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.


## బేతంచర్ల వ్యవసాయ అధికారిగా విజయ్ కుమార్ రెడ్డి

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారిగా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం పదవీ భాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వ్యవసాయ అధికారిగా పని చేసిన జి.కిరణ్ కుమార్ బదిలీపై ఎమ్మిగనూరుకు బదిలీ అయ్యారు. కర్నూలు జిల్లా గూడూరు నుండి, బేతంచెర్ల మండలంనకు బదిలీపై వచ్చిన విజయ కుమార్ రెడ్డి సోమవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంక సుబ్బ రాయుడు మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల రైతు సంఘం నాయకులు బి.మధు సూదన్,సి.శ్రీనివాసులు,సురేష్,జి.వేణుగోపాల్,బి.యస్వంత్ మరియు ఎఈ.ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నా

# ‘తల్లికివందనం’లో వైకాపా వారికే ఎక్కువ లబ్ధి...!?




గత రెండు మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా ‘తల్లికివందనం’పైనే చర్చ జరుగుతోంది. సామాన్య ప్రజలతో పాటు, అధికార, అనధికార, రాజకీయవర్గాలు ఈ పథకంపై చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానమైన ‘తల్లికివందనం’ పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15వేలను వారి తల్లి ఎకౌంట్‌లో వేసింది. ఎవరూ ఊహించని విధంగా ఈ పథకం అమలు కావడం..అన్నివర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. అసలు ప్రభుత్వం ఎలా ఇన్నివేల కోట్లు తెచ్చింది అనే దానిపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతుండగా, ప్రజల్లో మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందనే దానిపై ఆనందంగా చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష వైకాపా మాత్రం ‘తల్లికివందనం’పై విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే..వారి విమర్శలను పట్టించుకునే నాథుడే లేడు. వాస్తవానికి ఈ పథకం ద్వారా వైకాపాను అభిమానించేవారికే ఎక్కువ లబ్ది కలిగిందనే సమాచారం వస్తోంది. ‘తల్లికివందనం’ ద్వారా లబ్దిపొందిన వారిలో వైకాపా కార్యకర్తలు, వారి సానుభూతిపరులే ఎక్కువ ఉన్నారని టిడిపి వర్గాలు అనధికారికంగా అంటున్నాయి. ఇప్పుడు ఈ పథకం ద్వారా లబ్దిపొందిన వారంతా వైకాపాకు ఓటు వేసేవారే..! ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు వైకాపాను గట్టిగా సమర్థిస్తున్నాయి. గత ఎన్నికల్లో కూడా వారంతా వైకాపానే సమర్థించారు. వైకాపా ఘోరంగా ఓడిపోయినా..ఆ పార్టీకి 40శాతం ఓట్లు వచ్చాయంటే..పైన చెప్పిన వర్గాల వల్లే. ఇప్పుడు ఈ వర్గాలకే ‘తల్లికివందనం’ ద్వారా ఎక్కువ లబ్ది కలిగిందనే వార్తలు వస్తున్నాయి. వాస్తవానికి ‘తల్లికివందనం’ పథకాన్ని గతంలో..జగన్ ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకాన్ని అనుసరించి అమలు చేశారు. గతంలో ఉన్న లబ్దిదారుల లిస్టు తీసుకుని, ఆ లిస్టుల్లో ఉన్నవారందరికీ ‘తల్లికివందనం’ పథకాన్ని అమలు చేశారు. అప్పట్లో కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇస్తే..ఇప్పుడు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి సొమ్ములు ఇచ్చేశారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు టిడిపి సానుభూతిపరులు, టిడిపి కార్యకర్తలు, మద్దతుదారులను ప్రభుత్వ పథకాల నుంచి బలవంతంగా గెంటేశారు. వైకాపాకు అనుకూలంగా ఉన్నవారు, వైకాపాకు ఓటేస్తారనుకునేవారికే అప్పట్లో జగన్ ప్రభుత్వం సంక్షేమపథకాలను ఇచ్చింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గతంలో ఉన్నదాన్నే యథాతథంగా అమలు చేసింది. వాళ్లుపెట్టిన నిబంధనలే ఇప్పుడూ పెట్టింది. దాంతో..టిడిపి సానుభూతిపరులకు ఇప్పుడు ‘తల్లికివందనం’లో పెద్దగా లబ్ది చేకూరలేదు. కాగా టిడిపిని సమర్థించే వర్గాలన్నీ...మధ్యతరగతికి, ఎగువమధ్యతరగతికి, ఉన్నత తరగతికి చెందిన వారే ఉంటారు. వీరిలో చాలా మంది ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ధాఖలు చేసి ఉంటారు. కొందరు లోన్ల కోసం, మరి కొందరు వాహనాల కోసం ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టిఉంటారు. దీంతో..వీరందరూ లిస్టులోంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. తమ ప్రభుత్వం ఒక్క రోజే రూ.10వేల కోట్లు పంచిపెట్టినా..తమకు ఏమీ అందలేదనే బాధ కొందరిలో ఉంది. మొత్తం మీద ‘తల్లికివందనం’ రాష్ట్రంలో సంచలనమే సృష్టించిందని చెప్పాలి. అయితే..వైకాపా సానుభూతిపరులకు ఎక్కువ లబ్ది చేకూరడంతో..వారు వచ్చే ఎన్నికల్లో వైకాపాకు దూరంగా జరుగుతారేమో చూడాలి. అయితే..అది జరిగే అవకాశాలు చాలా స్వల్పం. ఇప్పటికే వైకాపా ఎవడబ్బ సొమ్ము పంచారు..? అది ప్రజల సొమ్ము అంటూ..ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారం వల్ల కొందరు లబ్దిదారులు..ఎవరు ఉన్నా ఈ పథకాలు వస్తాయి...? ఓట్లుమాత్రం..మాకు ఇష్టమైన పార్టీకే వేసుకుంటామని చెబుతున్నారు. మొత్తం మీద..రూ.10వేల కోట్లు పంపకం ద్వారా..కూటమి ప్రభుత్వం రాజకీయంగా పెద్దగా లబ్ది పొందలేదేమోనన్న అనుమానాలు టిడిపిని అభిమానించేవారిలో వ్యక్తం అవుతున్నాయి.

# నడి రోడ్డు పై సాక్షీ పత్రిక వసూళ్లు?

**అనంతపురం జిల్లా, ఉదయం న్యూస్**

అనంతపురం పట్టణంలో సాక్షి పత్రికలో పని చేస్తున్న కొంత మంది సిబ్బంది విపరీతమైన వసూళ్లకు పాల్పడతున్న పరిస్థితి. ఈ విషయం బయటకు చెపితే నీ ప్రాణానికే ముప్పు అంటు బేదిరింపులు,ఇదే పత్రికలో పని చేస్తున్న ఓ వ్యక్తి నేల మాములతో విసిగిపోతున్నా అనంతపురం




పట్టణంలో కొంత మంది అధికారులు, వ్యాపారస్థులుడబ్బు తీసుకుంటూ కెమెరా కంటికి చిక్కిన సాక్షి దిన పత్రిక బ్యూరో ఇంఛార్జి రామచంద్రారెడ్డి.
వీడియో వైరల్ గా మారడంతో ఘటన పై ఆరా తీస్తున్న యాజమాన్యం. ముందు నుంచి ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్యూరో ఇంఛార్జి రామచంద్రారెడ్డి.

# ప్రతి ఒక్కరి కీ "తండ్రే నిజమైన హీరో...!"





**కర్నూలు ,జూన్ 16:**

ప్రతి ఒక్కరి జీవితంలో తమ తండ్రే నిజమైన హీరో అని కర్నూలు భాష్యం స్కూల్ అధ్యాపకులు అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడే ప్రతి తండ్రి సమాజంలో గొప్ప హీరో లాంటివాడే నని భాష్యం స్కూలు ప్రిన్సిపాల్ కుసుమ, హెచ్,ఎం.సఖ్యత చెప్పారు. సోమవారం కర్నూలు బాలాజీ నగర్ లోని భాష్యం స్కూల్లో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు తమ పాఠశాలలో ప్రతి ఏడాది మదర్స్ డే ,ఫాదర్స్ డే వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. భాష్యం స్కూల్లో ఉన్నత ప్రమాణాలతో కూడినవిద్య తోపాటు నైతిక విలువలు బోధిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ,సమాజం పట్ల అవగాహన నేర్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు భాష్యం స్కూల్ అధ్యాపకులు ధరణి ,సాజిదా, లలిత పీఈటీలు సింహాద్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు జ్యోతిష్య జ్ఞానరత్న బిరుదు



**ఉదయం ప్రతినిధి**



కర్నూలు నిస్వార్థంగా ఎలాంటి స్వలాభ పేక్ష లేకుండా ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో పౌరులకు వేదాంతరీత్యా సేవలందిస్తున్న కర్నూలు జిల్లా వాసి ఎస్.ఎస్.బాబా కు జ్యోతిష్య జ్ఞాన రత్న గౌ రవ బిరుదును నేడు హైదరాబాదులో జరిగిన 16వ వైదిక జ్యోతిష్య సదస్సులో విశ్వ జ్యోతి విశ్వ జ్యోతి ష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు కొనసాగింది. ఈ సందర్భంగా కర్నూల్ వాసి ఎస్.ఎస్.బాబా సేవలు గుర్తించి జ్యోతిష్య జ్ఞాన రత్న గౌరవ బి రుధులు గౌరవ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సాయి భాష మాట్లాడుతూ ఎస్ . ఎస్.బాబా కుఇంత గొప్ప గౌరవాన్ని అందించడానికి కారణమైన విశ్వ జ్యోతి సంస్థకు అలాగే నాకు విద్య నేర్పిన గురువులకు నా కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రెండు దశాబ్దాలుగా నా జీవితం జ్యోతిష్య సేవకు అంకితం చేశానని పలువురికి జాతక విశ్లేషణ దోష పరిహారాలు శాస్త్రాదారిత మార్గదర్శకంగా అందజేస్తున్నాను. ఈ పురస్కారం నా జీవితంలో మళ్లీ ఒక ప్రేరణగా నిలుస్తుంది. నా ఈ జీవిత ప్రయాణంలో విశ్వాసముంచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నట్లు అన్నారు. జ్యోతిష్య జ్ఞానరత్న ఎస్ . ఎస్.బాబా తెలిపారు ఈ పురస్కారాన్ని దైవజ్ఞ రత్న బహు గ్రంథ రచయిత శ్రీ పుచ్చ శ్రీనివాస్ రావు జ్యోతిష్య విశారద గ్రంథ రచయిత శ్రీ పాలపర్తి శ్రీకాంత్ శర్మ చేతుల మీదుగా అందుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రముఖులైన వీరికి కృతజ్ఞతాభినందనలు తెలియజేసుకున్నట్లు చెప్పారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..ఒంటిమిట్ట మండలానికి చెందిన వెంకటసుబ్బమ్మ తమ పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప జేయాలని అభ్యర్తించారు. తొండూరు మండలానికి చెందిన శ్రీనివాసులు పంట నష్టపరిహారం ఇప్పించాలని అర్జీని సమర్పించారు.వేంపల్లి మండలానికి లక్ష్మీ నారాయణ తన భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "తల్లికి వందనం" కార్యక్రమంలో పాల్గొన్న:

**ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి**



"21వ "డివిజన్ పరిధిలో "తల్లికి వందనం" రాని వాళ్ళ కోసం ,గ్రామ సచివాలయంలో ప్రభుత్వం "గ్రీవెన్స్" లో పాల్గొని , ఎలా "అప్లై" చేయాలో,ఎలా చేస్తే "తల్లికి వందనం" "అమౌంటు" అందుతుందో వారికి వివరించడం, వచ్చిన వారికి సలహాలు, సూచనలు చేసిన తిరుపతి శాలివాహన పార్లమెంట్ అధ్యక్షులు ఆముదాల తులసి దాస్.ఈ సందర్భంగా ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ ప్రభుత్వం "ప్రవేశపెట్టే "ప్రతి ఒక్క "పథకము"ను ప్రజలకు అందుబాటులో ఉండి, "ప్రభుత్వ పథకాలు" సక్రమంగా అందరికీ అంది, న్యాయం జరిగేలా చూడడం ప్రతి ఒక్క "తెలుగుదేశంపార్టీ" "కార్యకర్త" బాధ్యతలో భాగం అనిఅన్నారు.ఈ సందర్భంగా సోమవారం "తల్లికి వందన" కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో "21 డివిజన్ "లోని "సచివాలయ "సిబ్బంది మరియు "తల్లికి వందనం" అందని "మహిళలు" పాల్గొనడం జరిగింది.

# నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుని

**నిందితున్ని అరెస్టు చేసిన బెజ్జంకి పోలీసులు.?**

**బెజ్జంకి ప్రతినిధి, ఉదయం న్యూస్**



160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనంముగ్గురు నిందితుల అరెస్ట్
నకిలీ విత్తనాలపై సిద్దిపేట పోలీసుల ఉక్కుపాదం,సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్నిందితుల వివరాలు:
దుర్గం శేఖర్ నివాసం సర్వాయిపేట గ్రామం, మండలం కోటపల్లి, జిల్లా మంచిర్యాల ఇనుకొల్లు వసంత రాంరెడ్డి నివాసం మైదుకూరు కడప జిల్లా.
కుందవరం ప్రభాకర్, గ్రామం కొండపల్లి, నంద్యాల కేసు వివరాలు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్ తెలియపరుస్తూ. సిద్దిపేట జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ. ఆదేశానుసారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్ రమేష్, జానకిరామ్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్ఐ తిరుపతిరెడ్డి, మరియు సిబ్బంది బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి బండ సంతోష్, నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నిన్న సాయంత్రం నాలుగు గంటలకు బెజ్జంకి ఎడ్లబండి చౌరస్తా వద్ద మంచిర్యాల జిల్లా కొత్తపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం శేఖర్ తండ్రి మల్లయ్య వయసు 30 సంవత్సరాలు అను అతనిని పట్టుకొని అతని వద్ద నుండి 4 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుని, విచారించగా బెజ్జంకి గ్రామ శివారులోని పాడుబడిన ప్రభుత్వ పట్టు పరుగుల కేంద్రం వద్ద నిల్వచేసిన నాలుగు బస్తాలలో గల 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోనైనది. పై ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకొని వారి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పై ముగ్గురి నిందితులను బెజ్జంకి ఎస్ఐ తిరుపతి రెడ్డి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.
ఈ సందర్భంగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి మాట్లాడుతూ విడివిత్తనాలు నకిలీ విత్తనాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరు నెలలు కష్టపడితే పంట చేతుకు వస్తుంది, విడి విత్తనాలు, నకిలీ విత్తనాలతో ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా విడిపిత్తనాలు నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లుగాని కలిగి ఉన్నట్లుగానే తెలిసినట్లయితే వెంటనే డయల్ 100 కు లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 87126677447, సమాచారం అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విడి విత్తనాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీను, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రమేష్, జానకి రామ్ రెడ్డి, బెజ్జంకి ఎస్ఐ తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి మండల వ్యవసాయ అధికారిగా సురేష్ బాబు బాధ్యతలు స్వీకరణ

**ఘనంగా స్వాగతం పలికి బొకేను అందజేసిన వ్యవసాయ శాఖ అధికారులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం నూతన మండల వ్యవసాయ అధికారిగా సురేష్ బాబు సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు తుగ్గలి లో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్ గడివేములకు బదిలీ కావడంతో,దేవనకొండ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబును జిల్లా అధికారులు తుగ్గలికు బదిలీ చేయడంతో సోమవారం రోజున తుగ్గలి మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబుకు తుగ్గలి మండల వ్యవసాయ శాఖ అధికారులు బొకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సరస్వతి,మల్లేష్,మహేంద్ర, వివిఎ లోహిత్,ఎంపీఈఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట కళ్యాణోత్సవం రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించాలి!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవం
కళ్యాణం రోజు రాష్ట్ర నలుమూలల నుండి ఇతర రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు వస్తారు.
భక్తులకు ఎలాంటి కలగకుండా చూడాలి దేవాలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బోనాలను,బల్కంపేట కళ్యాణోత్సవం, రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
సోమవారం బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవాలయ
ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎండోమెంట్ వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ విభాగాల అధికారులతో సమావేశం ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా మంత్రి సమక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూలై 1న శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో జరిగే కళ్యాణం, రథోత్సవం తదితర కార్యక్రమాల పై అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి సూచించారు.
గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.
గర్భిణీ ,చిన్నపిల్లలు ,మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం బారికేడ్లు , క్యూలైన్ లలో ఇబ్బందులు తలెత్తాయని
సీసీ కెమెరాల తో నిరంతర భద్రత పర్యవేక్షణ చేయాలనివిద్యుత్ సరఫరా లో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,
మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ,జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.విద్యుత్ కేబుల్ లు వ్రేలాడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
శానిటేషన్ కోసం అదనంగా ప్రత్యేక సిబ్బంది ,మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు మెయిన్ రోడ్డు పై లైటింగ్ డెకరేట్ , పెద్ద లైట్స్ ఏర్పాటు చేయాలని,ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉచిత ప్యూరిఫైడ్ మంచినీటి సరఫరా ,అదనంగా వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు,హెల్త్ క్యాంప్ లు, అంబులెన్స్ ల ఏర్పాటు చేయాలన్నారు.నిరంతర లైవ్ సరఫరా, పబ్లిక్ అనౌన్స్మెంట్, స్క్రీన్ లు ఏర్పాటు చేయాలి,పోలీస్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అమ్మవారి కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.
కళ్యాణం ,రథోత్సవం నాడు సమాచార శాఖ ,పోలీస్, రెవెన్యూ, జిహెచ్ఎంసి, దేవాదాయ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయాలని తెలిపారు.
గత సంవత్సరం గుడి లోపల అభిషేకం జరుగుతుంటే భక్తులను ఆపడం వల్ల కొంత తోపులాట జరిగింది.. అలాంటి పరిస్థితి రావద్దు.. భక్తులను అనుమతివ్వాలి
డీజే సౌండ్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది.ఇబ్బందులు లేనంత వరకు సౌండ్ పెట్టుకొని ఆట పాట నృత్యం చేసుకోవాలన్నారు

# ఓ బాధ్యత గల తల్లిదండ్రి నీ బాధ్యత ఏమిటి..?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నీ పిల్లల భవిష్యత్తును కోరేవాడివైతే ప్రశ్నించునీ పిల్లలను చేర్చే ముందు పాఠశాలకు అనుమతులు ఉన్నాయా. అని వారిని అడిగావా,
విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలకు ఉండవలసిన విశాలమైన తరగతి గదులు. ఆట స్థలం.. ల్యాబ్లు..మీ పిల్లలకు రక్షణ సౌకర్యాలు? అర్హత గల ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది. వంటివి ఉన్నాయా లేవా, అని ప్రశ్నించావా, వేల లక్షల రూపాయల ఫీజులు ఎందుకు చెల్లించాలని నిలదీశావా? అందుకు సంబంధించిన ఏ ప్రభుత్వ చట్టం ఉత్తర్వులు ఏమన్నా ఉన్నాయని అడిగావా,పాఠశాలలో అంగళ్లు తెరిచి పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాంలు, వేల రూపాయలకు అమ్ముతుంటే నేను బయట కొంటానని నేను కొనవని నిగ్గదీస వా?స్కూల్ బస్సులు సిబ్బంది కండిషన్ లో ఉన్నాయా లేవా పరిశీలించావా,ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఈ టెక్నో ఆ టెక్నో అని తోక పేర్లు పెట్టి లక్షలు గుంజుతుంటే.. ఏమిటిది అన్నావా,
ఏనాడైనా మండల జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసావా.. వారు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించావా,నీకు నా భారత దేశ రాజ్యాంగం ప్రశ్నించే హక్కు ఇచ్చింది.. బ్రతికే హక్కు ఇచ్చింది.. అందరికీ సమానమైన విద్య హక్కు ఇచ్చింది.. చట్టం అందరికీ సమానమన్న హక్కిచ్చింది.నీకోసం నీ బిడ్డల భవిష్యత్తు కోసం భవిష్యత్ తరాల బిడ్డల కోసం ప్రశ్నించు? నీ హక్కులు నిలబెట్టుకోనాణ్యమైన ఉన్నతమైన ఒత్తిడి లేని ఆత్మహత్యలు లేని విద్య కోసం నిలబడు, నీ బిడ్డల కందించు.. చదివించుతలిదండ్రులారా మారుదాం మారుద్దాం తల్లిదండ్రులం ఐకృత ను చాటుదాం.. పిల్లల కు ఉన్నత విద్య అందిద్దాంఅక్షరం ఓ ఆయుధం. ఇదే మీ పిల్లల భవిష్యత్ .. భవితవ్యం.. జాతీయ బీసీ సంక్షేమ సంగం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# జిల్లా అభివృద్ధికి అందరం కలిసి పని చేయాలని

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి 98 దరఖాస్తులు వచ్చాయి.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనిద్దేశించి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. వివిధ శాఖల వారీగా మే 31 వరకు ఉన్న ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల వివరాలను తెలియజేస్తూ రేపు సాయంత్రం లోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల వివరాలను. పెండింగ్ కు గల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల డిస్పోజల్ వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభానికి ముందు 9:30 గంటలకు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తానని క్రితం వారం ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పూర్తి రిపోర్టుతో జిల్లా అధికారులు హాజరు కావాలని అన్నారు. అత్యవసర పరిస్థితి ఉంటే మాత్రమే ప్రజావాణి రోజు జిల్లా అధికారులకు సెలవు మంజూరు చేస్తానని, జిల్లా అధికారులు తప్పకుండా తన అనుమతి లేకుండా సెలవు పెట్టరాదని అన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క ప్రభుత్వశాఖ కార్యక్రమాల ప్రగతిపై ప్రతినెల 2 సార్లు చొప్పున 15 రోజులకు ఒకసారి ప్రతిరోజు కొన్ని శాఖల చొప్పున ప్రతి శాఖను నెలలో రెండు సార్లు సమీక్షిస్తారు. సమీక్ష నిర్వహిస్తానని ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులు అందరూ ఆ సమీక్షలో పూర్తి నివేదికలతో హాజరుకావాలని అన్నారు.
ఈనెల 21న జిల్లా కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా అధికారులందరూ తప్పక పాల్గొనాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి సేవా సంఘమునకు నూతన అధ్యక్షునిగా T.G. శివరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి మంత్రాలయం:-**




ఆదోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమం లో కౌతాళం మండలం లక్ష్మీనరసిం హస్వామి ఉరుకుంద (ఈరన్న స్వామి) క్షేత్రం సేవా సంఘంనకు మారుతి రావు ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు ను టీజీ శివరాజ్ ను ఏకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారుమాజీ అధ్యక్షులు పాండురంగయ్య శెట్టి సంఘంనకుచేసిన అభివృద్ధి కార్యక్రమాలు సేవ కార్యక్రమా లుచేశారని సంఘం సభ్యులుప్రశం సించారునూతన అధ్యక్షులుగా ఎన్నికైన టీజీ శివరాజ్ గారు కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గారి సోదరులు కృషి పండిత్ అవార్డు గ్రహీత టీజీ శివరాజ్ గారు మాట్లాడుతూ సంఘమునకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ సంఘమభివృద్ధికి పాటుపడతానని సేవ దృక్పథంతో కొనసాగుతానని తెలియజేశారు భారీ పరిశ్రమల
శాఖ%ఛ%
ఫుడ్ ప్రాసెసింగ్ రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు సంఘం సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో కర్నూలు ఆదోని పట్టణాలకు చెందిన సభ్యులు టీవీ రత్న ప్రసాద్, గోనూరు యుగంధర్ శెట్టి,భూమా కృష్ణమోహన్,మలిపెద్ది నాగేశ్వరరావు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# అనమతులులేని ఆధార్ సేవ కేంద్రలపై చర్యలుతీసుకోవాలి...

**పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జేసీ నవ్య కు వినతి...**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి గాంధీ సర్కిల్, ఏద్దుల మార్కెట్ ఆధర్ సేవ కేంద్రాలు స్కూల్ డిపార్ట్మెంట్ పేర్లతో ఇష్టనుసారంగా డబ్బులు దండుకుంటున్న ఆధార్ కేంద్ర నిర్వాహకులపై చర్యలుతీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం(పి.డి.యస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు డిమాండ్ చేశారు.సోమవారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో జేసీ నవ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వానికి విరుద్ధంగా వ్యక్తిగత సెంటర్లో ఏర్పాటు చేసుకొని పర్మిషన్లు లేకుండా వేరే వాళ్ళ లాగిన్లతో పేరు చేంజ్ కి,అడ్రస్ చేంజ్ కి డేట్ అఫ్ బర్త్ చేంజ్ కి 100రూ" నుండి 500 రూ" రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఎంఆర్ఓ కు ఫిర్యాదు చేసిన కూడా చూసించుడనట్లు ఉండడం దారుణం అన్నారు.అలాగే విద్యార్థులు, ప్రజల అవసరలా ఆసరాచేసుకొని వారికీ ఇష్టనుసారంగా డబ్బులు వసూలుచేస్తున్న ఆధార్ కేంద్ర నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలనీ వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమం లో నాయకులు ధనుష్, అమిర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మన్నవరానికి బిజెపి తెదేపా గ్రహణం

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 16**



శ్రీకాళహస్తి : మన్నవరంలో ఎన్టిపిసి బెల్ సంయుక్తంగా నిర్మింప తలపెట్టిన ఎన్బిపిపిఎల్ విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీల కుట్ర కారణంగానే మద్యం తరంగా ఆగిపోయిందని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 20వేల మందికి పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన్నవరం సమీపంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి రాగానే ప్రాజెక్టులో ఉత్పత్తులను ఆపేయడంతోపాటు తదుపరి నిర్మాణాలను పూర్తిగా ఆపేసినట్లు పేర్కొన్నారు. దీంతో శ్రీకాళహస్తి ప్రాంతంలోని నిరుద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమిలో బిజెపి భాగస్వాములుగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రాజెక్ట్ చూడాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తాత్కాలిక ప్రజాప్రతిన పనిచేస్తున్న ఉద్యోగ గ్రంథాన్ని పెర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్. కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి. కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారుప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# పేరుతో విద్యా మాఫియా నడిపితే చూస్తూ ఊరుకోము- ఏఐఎస్ఎఫ్ నాయకులు

**అసత్య ఆరోపణలు చేసిన ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని %CI% వెంకటేశ్వరరావు కి ఫిర్యాదు చేసిన (%AISF, SFI, AIYF%) వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు**

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకొని పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలని ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుని పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రతాప్ హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీవాణి పాఠశాల యందు అక్రమంగా అమ్ముతున్న బుక్స్ ను బయట ప్రదర్శించి నిరసన తెలియజేశారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అసత్య ఆరోపణలు చేసిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ %APPUSMA% జిల్లా, స్థానిక మండల నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, భాస్కర్, హుస్సేన్ భాష, వెంకట రాముడు, దస్తగిరి, సుబ్బయ్య, బాల మద్దిలేటి, విజయ నాగరాజు, గోవిందరెడ్డి, ఉత్తేజ్, రాజేష్, వలి, రవి, డోన్ యూనిట్ మధుసూదన్ రాజేష్ నాగేంద్ర మరియు ప్రైవేట్ విద్యా సంస్థలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీ.ఐ వెంకటేశ్వరరావుకి, విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సోమశేఖర్ కి (%ూ×ాఖీ, ాఖీ×, ాూఖీ%) నాయకులు ఫిర్యాదు చేసి అనంతరం మాట్లాడుతూ..... నలుగురికి ఉపాధి కల్పించే ప్రైవేట్ పాఠశాలలు అంటే మాకు గౌరవం ఉందని, విద్యను వ్యాపారం చేసి అంగట్లో సరుకుగా మార్చి ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్ విద్యా మాఫియాగా ఏర్పడి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో బుక్స్ వ్యాపారాల పేరుతో దోపిడీ చేసే వారికి మాత్రమే మేము వ్యతిరేకం అని అన్నారు, అక్రమ



విద్యా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ని ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకుని పై అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు ఫిర్యాదులు చేసే ముందు సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగి నిరంతరం విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్మించి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని, అక్రమ కేసులను, జైళ్ళను సైతం లెక్కచేయకుండా నిరంతరం విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా, విద్య ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) చరిత్ర తెలుసుకొని మాట్లాడితే మీకు మీ స్థాయికి తగిన గౌరవం ఉంటుందని సూచించారు 1936 లో ఆవిర్భవించి స్వాతంత్ర్య పోరాటంలో వేలాదిమంది విద్యార్థులను ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి ఉందని, విద్యా సంస్థల పేరుతో మాఫియాగా ఏర్పడిన విచ్చలవిడిగా విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ సంఘానికి ఏ రకమైన చరిత్ర ఉందో చెప్పాలని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు చేయూత అందించి నామ మాత్రపు ఫీజులు తీసుకుని, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు అండగా ఉండి సహకరించి విద్యను అందించే యాజమాన్యాలంటే మాకు, మా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అమితమైన గౌరవం ఉందని తెలిపారు, విద్యాశాఖ అధికారుల మీద చట్టం మీద మాకు నమ్మకం ఉందని అలా డబ్బుకు విద్యాశాఖ అధికారులు లొంగిపోయేవారు కాదని మేము నమ్ముతున్నామని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపడతారని ఆశిస్తున్నామన్నారు విద్యా మాఫియా చేస్తున్న అరాచకలను ప్రశ్నిస్తున్న వారిపై రెడ్డి అనే ఆధిపత్య కులాహంకారాన్ని ప్రదర్శిస్తే మా ఆత్మగౌరవం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతామని, అల్లరి చిల్లరగా, అసత్య ఆరోపణలు, చేసే మీ ఉడత ఉబ్బులకు

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సమరశీల పోరాటాలతో ఆధారాలతో సహా దీటైన సమాధానం చెబుతుందని జిల్లాలో ఏడవ తరగతి పర్మిషన్ ఉంటే పదవ తరగతి వరకు నిర్వహిస్తూ విద్యార్థులు అడ్మిషన్లు వేరే స్కూల్లో నమోదు చేస్తూ, డిగ్రీ కళాశాల అనుమతులు లేకున్నా కళాశాల నిర్వహిస్తూ, రెండవ బ్రాంచ్ పాఠశాలలకు అనుమతులు లేకుండా నిర్వహిస్తూ, ల్యాబ్, లైబ్రరీ లేకుండా... ఓవైపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలలో బుక్స్ యూనిఫామ్ షూ టై బెల్టు అమ్మకూడదని నిబంధనలు చెబుతున్నా.... అమ్మితే తప్పేంటని ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ వారు బహిరంగంగా మీడియాలోనే అంటున్నారంటే విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు అర్థం కావడం లేదన్నారు.. నిబంధనల ప్రకారం సరైన బిల్డింగ్ లేకుండా రేకుల షెడ్డులో, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలాలు (గ్రౌండ్), క్వాలిఫైడ్ స్టాఫ్, తల్లిదండ్రుల కమిటీ నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి తక్షణమే అధికారులు అలాంటి పాఠశాలల గుర్తింపును రద్దుచేసి సీజ్ చేయాలని లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కలిసి వచ్చే విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లిఖార్జున, రోహిత్, అస్లాం, మండల ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ, మధు, ప్రదీప్, సాయి, రాజవంశీ, రాజారమేష్, గణేష్, ఆదిత్య, నాగరాజు, యువరాజు, తదితరులు పాల్గొన్నారు

# కొలిమిగుండ్ల మండలంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైసిపి సర్పంచులు వినతిపత్రం...

**కొలిమిగుండ్ల, జూన్ 16, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం నాడు వైఎస్ఆర్ పార్టీకి చెందిన సర్పంచ్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసి మండలంలో ఉన్న సర్పంచులను ఆదుకోవాలని సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో లాయర్ మహేశ్వర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఎర్రగుడి కంబగిరి స్వామి, ఈశ్వరయ్య, కొండయ్య, బి. మహేశ్వర్ రెడ్డి, నందిపాడు గురెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇంకా తదితర సర్పంచులు సభ్యులు పాల్గొన్నారు.

# ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఉదయం న్యూస్ వనపర్తి**




వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నాగనమోనీ చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో %దీజఖీ% జిల్లా అధ్యక్షునిగా పెళ్లి విల్లా తిరుపతయ్య యాదవ్ (ఎల్ఐసి అడ్వైజర్) ను ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గుంటి కురుమూర్తిని ప్రమోట్ చేస్తూ వెనుకబడిన కులాల సమాఖ్య బి సి ఎఫ్ అనుబంధ సంస్థ అయినా బీసీ విద్యార్థి ఫెడరేషన్ ( బీసీఎస్ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగింది . బీసీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన కురుమూర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో బీసీ విద్యార్థి ఫెడరేషన్ బలోపేతం చేయాలని అన్ని విద్యాసంస్థల్లో బీసీ ఎస్ఎఫ్ కమిటీలను వేయాలని సూచించారు . ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పెళ్లి విల్లా తిరుపతయ్య యాదవ్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ వనపర్తి జిల్లాలో బీసీఎఫ్ ను మరింత బలోపేతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ బీసీల సమస్యలపై కృషి చేస్తూ బీసీల డిమాండ్లను సాధించేందుకు కోసం 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ , రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ (%BCSF%) అధ్యక్షులు కురుమూర్తి, రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్ , BCF జిల్లా ఉపాధ్యక్షులు వి . సురేష్ బి సి ఎఫ్ అనుబంధ మహిళా సంఘం మహాజన మహిళా సమాఖ్య , జిల్లా అధ్యక్షురాలు జానంపేట లీలావతి పాల్గొన్నారు .

## పెద్దమందడి మండలం, చీకరు చెట్టు తాండ గ్రామంలో ఈరోజు వనపర్తి

**ఉదయం న్యూస్ వనపర్తి**



శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి . ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మరియు
మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్
ఈ భూమి పూజ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ , గ్రామ స్థానిక మాజి సర్పంచ్ వి.రాధాకృష్ణ , దొడగుంటపల్లి వెంకటేశ్వర రెడ్డి , గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతి సుధా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. సునీల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఎం శంకర్ నాయక్, పి. కిషన్, వి. శ్రీను, పి.బాలు, సురేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మూడవత్ సునీత రమేష్, పాత్లావత్ జీజా గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైమానిక దళం లో ఉద్యోగాలు పొందాలి

**రాయచోటి, జూన్ 16: (ఉదయం ప్రతినిధి)**



భారత వైమానిక దళంలో యువకులు ఉద్యోగాలు పొందాలని భారత వైమానిక దళానికి చెందిన ఉన్నతాధికారులు సందీప్ కుమార్, సురేంద్ర సింగ్ లు సూచించారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల భారత వైమానిక దళం ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నుండి వచ్చిన భారత వైమానిక దళానికి చెందిన కార్పోరల్స్ శ్రీ ఎన్. సందీప్ కుమార్ మరియు శ్రీ సురేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వైద్య, శారీరక అర్హతలతో పాటు ప్రవేశ పరీక్షల ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాలు పొందవచ్చని వారు వివరించారు.ముఖ్యంగా ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ కంబైన్డ్ డిఫెన్స్ స్కీమ్ మరియు యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్ వంటి ఎంట్రీల ద్వారా బీటెక్ విద్యార్థులకు మంచి అవకాశాలున్నాయని తెలియజేశారు.ఇంజనీరింగ్ బ్రాంచ్ లోని ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలపై వివరాలు అందజేశారు. కనీసం 60% మార్కులతో బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, ఎంపిక అనంతరం ఫిజికల్, మెడికల్ టెస్టులు, ఇంటర్వ్యూలు కూడా విజయవంతంగా పూర్తి చేయవలసి ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,భారత రక్షణ రంగంలో సేవ చేయడం ప్రతి విద్యార్థికి గర్వకారణంగా ఉంటుంది. మన విద్యార్థులు ఇటువంటి అవకాశాలను వినియోగించుకొని దేశ సేవలో భాగస్వాములవ్వాలి" అని సూచించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ప్లేస్మెంట్ ఆఫీసర్ కొత్తపల్లి ఇంతియాజ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వైమాని గదల అధికారులను సన్మానిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల అధ్యాయక బృందం.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జాబితాలో అవకతవకలు. ఇల్లు ఉన్నవారికి, నాయకులకు ఇచ్చారు. ఇల్లు లేని వారికి మొండి చేయి చూపారు...

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఎంక్వయిరీ చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక.

ఈరోజు జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు నాయకులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే కల్పించుకుని ఇందిరమ్మలలో కమిటీలదే ఫైనల్ అని, ఏదైనా ఉంటే లిస్టులో వాటిని మీరే గుర్తించి చెప్పండి తీసివేస్తాము అని చెప్పడంతో వారం రోజుల్లో రుజువు చేస్తామని చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి పట్టణంలో పలుమార్లు జాబితాను మారుస్తూ, ఆఖరిగా బీదవారి పేర్లు తీసి వేసి నాయకుల బంధువులకు, కోటీశ్వరులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం దేనికి సంకేతం అని. ఇలాంటి పర్యవేక్షణ లేకుండా నాయకులు చెప్పిన జాబితా ఓకే చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పై అధికారులకు ఫిర్యాదు చేసి అన్ని పార్టీలతో కలిపి ధర్నాకు పిలిపినిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, మాజీ కౌన్సిలర్ కొండన్న, గడ్డం మీది గోపాల్, శాంతన్న, శివకుమార్ కృష్ణయ్య దేశి నాగరాజు, రామస్వామి, కురుమూర్తి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్నా కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఆర్ పి ఎస్ ఎఫ్**

**ఎమ్ఆర్ఓ గారికి వినతిపత్రం అందచేసిన ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగన పట్టణంలో ఉన్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు మరియు డొనేషన్లు వసూలు చేస్తు విద్యార్థుల తల్లితండ్రులు నుంచి నిలువు దోపిడీ చేస్తున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ (ఉచిత నిర్బంధ విద్య )ద్వారా 25% అడ్మిషన్స్ కేటాయించలి అని జీవో ఇవ్వగా ఎమ్మిగనూరు లో కొన్ని పాఠశాలలు అడ్మిషన్స్ తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయం పై విద్య శాఖ అధికారులుకీ తెలిపిన కూడా వారు మాకు ఎటువంటి సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. కావున ఇప్పటికి అయినా అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని సిజ్ చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ఆర్ఓ గారు సానుకూలంగా స్పందించి అటువంటి పాఠశాలలకు నోటీసులు పంపిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కలంభాష, ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జూన్ 16**



: కోటప్పకొండపై వేంచేసియున్న త్రికోటేశ్వర స్వామిని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. కొండపై పారిశుధ్యం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మంచినీటి వసతిని ఉద్యోగుల పనితీరు పై భక్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండపై ఉండే సిబ్బంది శ్రద్ధతో సేవలందించాలని ఆదేశించారు అనంతరం స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అర్చకులు అభిషేకం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# అయోధ్యలో రామదర్బార్ దర్శనం

**భక్తులకు అనుమతించిన ట్రస్ట్**



అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం మొదటి అంతస్తులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం తొలిసారిగా భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. శనివారం నుంచి భక్తులను రామ దర్బార్ సందర్శనకు అనుమతించాలని ట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. దీంతో శనివారం సాయంత్రం 5-7, 7-9 గంటల మధ్య రెండు స్లాట్లలో రామ దర్బార్‌ను సందర్శించేందుకు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించాలని నిర్ణయించిట్లు శ్రీ రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా తెలిపారు. రామదర్బార్ ప్రతిష్ఠాపన జూన్ 5వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 1.25 నుంచి 1.40 గంటల మధ్య అభిజిత్ ముహూర్తంలో జరిగింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, హనుమంతుడితో కూడిని రామదర్బార్ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. వీటితోపాటు- ఆలయ ప్రాంగణంలో మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జరిగింది. రామ్‌లల్లా దర్శనం తరహాలోనే రామదర్బార్ దర్శనానికీ పాసులు జారీ చేస్తున్నామని అనిల్ మిశ్రా తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక స్లాట్ ఉంటుందని, ఒక్కో స్లాట్‌కు 300 పాసులు జారీ చేస్తామని చెప్పారు. ఉదయం 7-9, 9-11, మధ్యాహ్నం 1-3, 3-5, సాయంత్రం 5-7, 7-9 వరకూ దర్శనం స్లాట్‌లు ఉంటాయని చెప్పారు.

# తల్లికి వందనం చూసి ఓర్వలేక విషప్రచారం

**వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**



అమరావతి: తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ది ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి

# పొదిలి రాళ్లదాడి కేసు

## మరో 15మంది అరెస్ట్

**ఒంగోలు:** ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగిన కేసులో మరో 15మందిని అరెస్ట్ చేశారు. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటికే 9మందిని అరెస్టు చేయగా.. తాజాగా మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు-, కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీ-సులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటు-లో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టు-కొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.




# ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ: ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో. .ముగియ నుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునా మాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమ తిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయు క్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి

**యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ**



భీమవరం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఆమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు.



యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం



శ్రీకాకుళం: డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను శ్రీకాకుళం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 6లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివేకానంద కేసు వివరాలను వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ చేశామని శ్రీకాకుళానికి చెందిన ఓ లేడీ డాక్టర్ నుంచి రూ. 13.50లక్షలు దోచుకున్నారని డీఎస్పీ చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు- తెలిపారు. నిందితులంతా కేరళ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే పక్రియ పోలీసుశాఖలో ఉండదన్నారు. ప్రజలు ఇలాంటి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళలను అవమానించేలా వైసిపి నేతల తీరు

ఒక్కరికి బెయిల్ వస్తే...ఏదో సాధించామన్నట్లు బిల్డప్

**తల్లికి వందనంపైనా నేతల దుష్ప్రచారం**

**మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి**



అమరావతి:మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటు-న్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు- ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ. 64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. 'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు- చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల

# రక్తదానం నిండు ప్రాణాలు కాపాడుతుంది

**రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా**



**విజయవాడ:** సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ- అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీషా పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ-ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీపీసీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు-చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ- వైచైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో
రెడ్ క్రాస్ ద్వారా రక్తాన్ని అందుబాటు-లో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు .దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ- తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీపీసీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు

# నా ఇంటికి నన్నే పోనివ్వరా



అనంతపురం: తాడిపత్రికి తనని పోలీసులు వెళ్లనివ్వడంలేదని తాడిపత్రి మాజీ ఎంఎల్ఎ కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులు పాటించడంలేదని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో ఖాకీలు చేస్తున్నారని విమర్శలు చేశారు. శనివారం ఉదయం తాడిపత్రికి వెళు తున్న పెద్దారెడ్డిని యల్లనూరు మండల తిమ్మంపల్లి గ్రామ శివారులో వాహనాలను పెట్టి పోలీసులు అడ్డుకోవడంతో పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే తాడిపత్రి పర్యటన పలుమార్లు వాయిదా వేసుకున్నానని, తాడిపత్రిలో సొంతిళ్లు ఉందని, తన ఇంటికి తాను వెళ్తానంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాడిపత్రిలో టిడిపి గుండాలు కత్తులు, కటారాలతో సంచరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో ఐపిఎస్ అధికారి విధులు నిర్వహిస్తున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో గంజాయి, అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, తాను తాడిపత్రికి వెళ్తే అక్రమ దందాలు సాగవని జెసి ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారని పెద్దారెడ్డి దుయ్యబట్టారు. విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉండడంతో తనకు రక్షణ కల్పించలేమని ఎస్పి జగదీష్ తెలిపారన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే ఆయనకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్: విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి.

విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్ధంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న



విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.



# నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

## రైతన్నన్నను కుంగదీస్తున్న వర్షాభావం తొలకరి ఆలస్యంతో రైతుల్లో ఆందోళన

హైదరాబాద్: ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్ష్షాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధి కారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆందోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం.

వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు.

ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో ఎప్పుడు పడతాయోనని వాపోతున్నారు. నైరుతి రుతుపవనాలు మే నెలాఖరుకే రాష్ట్రాన్ని తాకాయి. రెండు రోజుల్లో తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు, ఆ తర్వాతి రెండు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వెల్లడించింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# తెలంగాణలో స్థానిక సందడి

### మంత్రుల ప్రకటనలతో నేతల అలర్ట్

### గ్రామాల్లో ఊపందుకోనున్న రాజకీయ వేడి

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలంటూ మంత్రులు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. గెలిచేది తామేనని కూడా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో జూన్, జూలై మధ్య ఎన్నికలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలను నిర్వహించేలా లోలోపల వేగంగా పావులు కదుపుతు న్నాయని అనుకోవచ్చు. ఇటీవల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క తదితరులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల పేరుతో మంత్రులు జిల్లాల పర్యటనలు చేసేస్తున్నారు. ఇదంతా ఓ రకంగా ప్రజల్లో తమ బలాన్ని మరింత పెంచుకునేలాచేసే యత్నమని గుర్తించాలి. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేకున్నా ఖాళీగా కూర్చునే ఆలోచనలో లేరు. పార్టీలన్నీ ఏదో ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళుతున్నాయి. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాయి. నేతలంతా ఏదో ఒక కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూడా నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతోంది. ఇలా జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట



ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ దీనిని బాగా ఉపయోగించుకుంటోంది. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టిస్తోంది. తెలంగాణ సస్యశ్యామలం కావడమే గాకుండా బంగారు తునకగా మారిందన్న ప్రచారంతో నేతలు, అధినేతలు తరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కూడా పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నేరుగా ఓటరు వద్దకు వెళ్లుతున్నాయి. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రతిపక్ష ఆశావహులు సైతం గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెల్లో స్థానిక ఉన్నికల హడావిడి కనిపిస్తోంది. నిత్యం ఎదో ఒక పార్టీ నేత, ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికి ఎన్నికల ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విమర్శలు చేస్తున్నారు. మంత్రులు రెవెన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల్లో భాగంగా ఊరూవాడ చుట్టేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలతో భాగస్వామ్యమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే విపక్ష బిఆర్ఎస్ గతంలో కెసిఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను వివరించడం, లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి వంటి పథకాలు అటకెక్కాయని విమర్శలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదకొండేళ్ల పాలనపై బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. స్థానిక నేతలు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన అందిస్తోందని విమర్శిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మొత్తంగా అన్ని పార్టీలు ఇప్పుడు ప్రజల్లో ఉంటున్నాయి. తమ ఘనతను చాటుతున్నాయి. తామే బెటర్ అని చెప్పుకుంటున్నాయి.

# దేశానికి ఆదర్శం కాళేశ్వరం

### దానిని ఉపయోగించే పని చేయండి

### మాజీమంత్రి వేముల సూచన

నిజామాబాద్:తెలంగాణలో గత సిఎం కెసిఆర్ అనుసరించిన రైతు విధానాలను కాంగరెస్ పాటించివుంటే రైతులకు ఇన్ని కష్టాలు వచ్చివుండేవి కావని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేమల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంను ఎలా ఉపయోగించుకోవాలో కూడా వీరికి తెలియడం లేదన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యవసాయ రంగంలో ఓ రోల్ మాడల్‌గా నిలిచిందని అన్నారు. రైతుబీమా పథకం దేశానికే మార్గదర్శకంగా మారనుందని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని తపించిన కెసిఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా అనేకానేక చర్యలు తీసుకుని ముందుకు నడిపించారని అన్నారు. అయితే కాంగ్రెస్ ఇవన్నీ పక్కన పెట్టి కాళేశ్వరంపై బురదజల్లే చర్యలకు ఉపక్రమించిందని అన్నారు. తెలంగాణ రైతులకు అండగా ఉంటూ



వ్యవసాయరంగంలో నంబర్‌వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బీమా అమలు చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే నామినీకి పది రోజుల్లో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందించామని చెప్పారు. అందుకే ఈ పథకాలను తెలుసుకున్న దేశంలోని అన్ని రాజకీయపార్టీలు కేసీఆర్‌ను కొనియాడాయన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ రైతుబీమా పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. కాళేశ్వరంలో నీళ్లు ఎలా లిఫ్ట చేయాలో తెలియక పొలాలు ఎండబెట్టారని, ప్రాజెక్టుల్లో నీరు చేరకుండా చేశారని అన్నారు. కాళేశ్వరం సహా చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తయితే ఇక సాగునీటికి ఢోకా ఉండదన్నారు. ఇప్పటికే చెరువుల పునరుద్దరణ కారణంగా జలకళను సంతరించుకున్నాయని అన్నారు. దీంతో సేద్యం అన్నది రైతుకు భారం కాబోదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టాలని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణలో 24గంటల కరెంట్, నీళ్లు, పెట్టుబడి, ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని అన్నారు.




# వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి రథోత్సవం

తిరుపతి: తిరుపతి అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి రథారోహణం, నిర్వహించారు. 09.00 - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సాయంత్రం ఊంజల్ సేవ, అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.ఆదివారం ఉదయం పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి ఏడుగంటలకు ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియ నున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ- ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



ఉదయం న్యూస్





# పాక్‌లో దంగల్‌ను అందుకే విడుదల చేయలేదు

బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమిర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు– ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమిర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్న అమిర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటు–న్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తేనే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమిర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమిర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది.



# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ ÷–టస్టైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.



# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ

టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు– తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.

# నటి కల్పికపై మరో కేసు

ప్రముఖ సినీ నటి కల్పిక గణేష్ మీద రోజుకో వార్త పుట్టుకొస్తోంది. తాజాగా ఆమె పై మరో కేసు నమోదయింది. అసలు విషయంలోకి వెళితే.. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి తనను దూషించింది అంటూ బాధితురాలు కీర్తన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చింది. ఆ÷–లనైన్ అబ్యూజింగ్ తో పాటు వేధింపులకు కూడా పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపింది. ఇక సోషల్ మీడియాలో స్టేటస్ పెట్టు–కోవడంతో పాటు–, బాధితురాలికి మెసేజ్ పెట్టి కల్పిక చాలా వల్గర్‌గా మాట్లాడిందట. ఇన్ బాక్స్ మెసేజ్లను, స్టేటస్ పెట్టిన స్క్రీన్ షాట్‌లను పోలీసులకు బాధితురాలు కీర్తన చూపించింది. దీంతో హైదరాబాద్ సైబర్ క్రూమ్ పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకున్నారు.



# కుబే మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

## హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు.పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.


# లిప్‌లాక్‌లకు తాను దూరం



'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది.

# సిఎంతో సినీ పెద్దలతో భేటీ నేడే

22వ తేదీకి బదులు ఆదివారానికి మార్పు నేటి సాయంత్రంచంద్రబాబుతో ప్రముఖులు సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ ఇండస్ట్రీ పెద్దల సమావేశం తేదీల్లో మార్పులు చేశారు. ఈ నెల 22వ తేదీకి బదులు ఆదివారం సీఎంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సాయంత్రం 4గంటలకి అమరావతిలో సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు భేటీ కానున్నారు. కాగా, ఈ సమావేశానికి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించబోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లనున్నారు.. ఈ నేపథ్యంలో ఆదివారమే సినీ పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో సినిమాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఏపీలో షూటింగ్లకు పర్మిషన్, లొకేషన్ సమస్యలు,



పన్నుల విధానం, సినీ పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబుతో సినీ పెద్దలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు సినిమావాళ్లు సీఎంను కలవకపోవడంతో ఇటీవల పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. అలాగే, ఏపీలో థియేటర్ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన అధికారులు.. థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు అయినా పూర్తిగా సినీ ఇండస్ట్రీ రాలేదు.. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేవలం సినిమా టిక్కెటల్ ధరలు పెంచుకునే క్రమంలో మాత్రమే కలుస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏం కోరతారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,